RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 239 | శనివారం, ఫిబ్రవరి 07 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram, Guntur, Nellor, Ongole, kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

### - కనీస వేతనాల అమలుకు డిమాండ్




**న్యూఢిల్లీ, 6 :** కనీస ఛార్జీలు, డ్రైవర్ల పని పరిస్థితులపై ఓలా, ఉబర్, ర్యాపిడో డ్రైవర్లు శనివారందేశవ్యాప్త సమ్మెకు దిగనున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ సమ్మె నిర్వహిస్తున్నారు. కనీసం ఆరు గంటల

మిగతా2లో...

### ఫిరాయింపుల వ్యవహారంపై

## స్పీకర్ విచారణ

- పటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ
- మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం



వివరాలు 2లో

## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

### - ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్,ఫిబ్రవరి 6 :** మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు.

మిగతా2లో...

### నిజామాబాద్

# రైతుల పోరాటం ఆదర్శం

- కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి
- అందుకే కెసిఆర్, కెటిఆర్‌లను కాపడుతున్నాడు
- కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం
- ధర్మపురి అర్వింద్‌తో జిల్లాకు ఒరిగింది శూన్యం
- బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం
- నిజామాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



**నిజామాబాద్,ఫిబ్రవరి 6 :** నిజామా బాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా

మిగతా2లో...



### రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో

## పడకండి

### - కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్,ఫిబ్రవరి 6 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల వేళ తమ ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్‌పై, ఆయన వ్యక్తిత్వం మీద రేవంత్ రెడ్డి విషం చిమ్ముతున్నాడని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి అని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద అని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా

మిగతా2లో...



## వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్

- న భూతో న భవిష్యత్తు అన్నట్టు నిర్వహిస్తాం
- గద్దర్ ఆలోచనలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది
- ప్రపంచ ఫిల్మ్ ఇండస్ట్రీ హబ్ గా హైదరాబాద్
- సినిమా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన భట్టి

**హైదరాబాద్, 6 :** వచ్చే ఉగాది రోజున గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించాలని ప్రపంచ ఫిలిం ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ వైపు తిరిగి చూసేలా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకా రాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్ లో గద్దర్ ఫిలిం అవార్డుల సందర్భంగా సినిమాల స్క్రీనింగ్ పక్రియ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు.

మిగతా2లో...



వివరాలు 2లో

### అండర్ 19 ప్రపంచకప్

## చాంపియన్ భారత్

- ఫైనల్లో భారత్ చేతిలో ఇంగ్లండ్ చిత్తు!
- 100 పరుగుల తేడాతో గెలుపొందిన టీమిండియా
- 411 పరుగులతో భారత జట్టు ఆల్‌టైమ్ రికార్డు

పురుషుల అండర్-19 వన్డే వరల్డ్‌కప్‌లో భారత కుర్రాళ్లు టైటిల్ పట్టేశారు. తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన భారత జట్టుకు ఆరో టైటిల్ కట్టబెట్టారు. ఇంగ్లండ్‌తో ఫైనల్లో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(175) విధ్వంసక శతకంతో విరుచుకుపడగా.. బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను బెంబేలెత్తించారు.

### రెపోరేట్‌లో కానరాని

## మార్పులు

- యధాతథంగా ద్రవ్యపరపతి విధానం
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా



**ముంబై,ఫిబ్రవరి 6 :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథా తథంగా ఉంచింది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బ్జడెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది.

మిగతా 2లో...

## టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

### - శ్రీవారిని దర్శించుకున్నాక వేదాశీర్వచనం



**తిరుమల,ఫిబ్రవరి 6 :** తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం

మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

### మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు రామ్

వివరాలు 2లో

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# రెపోరేట్‌లో కానరాని మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని అర్బీఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

# టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో బాధ్యతలనూ రవిచంద్ర నిర్వర్తించనున్నారు.

# నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

(మొదటి పేజీ తరువాయి)

పాటు డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొంటారని కార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సమ్మె కారణంగా దేశవ్యాప్తంగా క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీ సేవలకు అంతరాయం ఏర్పడనుంది. సమ్మెలో పాల్గొనే డ్రైవర్ల సంఖ్యను బట్టి ఆయా ప్రాంతాల్లో సేవల్లో సమ్మె తీవ్రత కనిపించనుంది. కనీస ఛార్జీలు, గిగ్ వర్కర్ల పని పరిస్థితులను నిరసిస్తూ ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ గిగ్ అండ్ ఎ÷-లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్ పేర్కొంది.క్యాబ్ సేవలను నియంత్రించేందుకు తీసుకొచ్చిన మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్, 2025 ఉన్నప్పటికీ ఆయా ఎ÷-లాట్‌ఫామ్స్ మాత్రం ఇష్టానుసారం ఛార్జీలు నిర్ణయిస్తున్నాయని కార్మికసంఘాలు పేర్కొంటున్నాయి. కాబట్టి ప్రభుత్వమే జోక్యం చేసుకుని కనీస ఛార్జీలను నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేటు వాహనాలను కమర్షియల్ అవసరాలకు వినియోగించడంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. డ్రైవర్ల ఆదాయానికి రక్షణ కల్పించడంతో పాటు, పని పరిస్థితుల మెరుగు కోరుతూ ఈ సమ్మె చేపడుతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్విక్‌కామర్స్ వర్కర్లు సమ్మె చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో కేంద్రం చొరవ తీసుకుని 10 నిమిషాల డెలివరీ హామీని తొలగించాలని ఆయా కంపెనీలకు సూచించింది. దీంతో బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెప్టో 10 నిమిషాల హామీని తొలగించాయి.

# మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు.ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నాన న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలావుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై జాగృతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

# రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్. కానీ, నేడు అధికారం చేతిలో ఉందనే అహంకారంతో, తన వైఫల్యాలను, తన ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద, ఆయన వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నాడు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అన్నారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి! మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద. కానీ రేవంత్ రెడ్డి తెలివిగా తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నాడు. ఈ విషపు వలలో మనం పడకూడదు. మన చర్చ, మన నిలదీత కేవలం ప్రజల కన్నీటి మీదనే ఉండాలి.ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాని ఆరు గ్యారంటీల గురించి నిలదీయండి. ఆ నమ్మకద్రోహం మీద యుద్ధంలా చర్చను మార్చండి అంటూ పిలుపునిచ్చారు. మన దృష్టిని ప్రజల సమస్యల మీదనే ఉంచుదాం.. మనకు ప్రాణసమానమైన తెలంగాణను ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం అని కెటిఆర్ అన్నారు.

# రేవంత్‌పై ఎన్నికల పిటిషన్

## - రేవంత్ అభ్యర్థనకు హైకోర్టు తిరస్కరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి 6** హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. 2023 లో భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు కాగా, వాటిని రద్దు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

# ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

**పటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ**

**మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 6 :** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో తాజాగా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ పక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు.అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# ఎన్‌కౌంటర్‌లో కామారెడ్డి మావోయిస్ట్ మృతి



**నాగపూర్,ఫిబ్రవరి 6 :** మహారాష్ట్రలోని గడ్చిరోలిలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. భమ్రాగఢ్ తాలూకా ఫడేవా అటవీప్రాంతంలో గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. నిన్న ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా, ఇవాళ మరో నలుగురి మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో గడ్చిరోలి డివిజన్ కమిటీ ముఖ్య నేత ప్రభాకర్ ఉన్నట్టు గుర్తించారు. అతడి స్వస్థలం తెలంగాణలోని కామారెడ్డి. మావోయిస్టు ప్రభాకర్‌పై రూ.50లక్షల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో సహా పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో పవన్ ప్రచారం రద్దు

**నల్లగొండ,ఫిబ్రవరి 6 :** తెలంగాణలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది.. ఆదివారం నల్గొండలో బీజేపీ తరఫున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని ముందే ప్రకటించింది తెలంగాణ బీజేపీ.. అయితే, తాజాగా పవన్ పర్యటన రద్దు అయినట్టు వెల్లడించింది.. ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు.. వ్యక్తిగత కారణాలతో పవన్ పర్యటన రద్దయ్యిందని ప్రకటించింది బీజేపీ.. ఇక, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 336 వార్డుల్లో జనసేన పార్టీ తరఫున అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.. ఈ నెల 11వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 336 వార్డుల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్టు పార్టీ ప్రకటించింది.. ఇందుకు సంబంధించి పార్టీ అభ్యర్థుల ః-ఫారమ్‌లు దాఖలు చేయగా, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఆమోదించారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేయనున్నారని పార్టీ వెల్లడించింది..

# నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

మారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కెసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్,సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కలలను ఉపయోగించి, ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు గద్దర్ అని ఆయన సేవలను డిప్యూటీ సీఎం కొనియాడారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఆయన పేరిట సినిమా అవార్డులను ప్రారంభించింది ఇది రెండవ సంవత్సరం అని వివరించారు. వచ్చే ఉగాది పర్వదినం రోజు ఘనంగా గద్దర్ ఫిలిం అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ద్దర్ చివరి రోజుల్లో వారితో తాను ఎక్కువ కాలం గడిపానని, వారి స్టూడియోలో అనేక ప్రయోగాత్మక పాటలు పాడారని, చివరి రోజుల్లో గద్దర్ రికార్డింగ్ స్టూడియోలో ఎక్కువ రోజులు గడిపారని డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు. తెలుగు సినీ పరిశ్రమలోని అన్ని విభాగాలకు అవార్డులను ఇవ్వబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కేవలం తెలుగు ఇండస్ట్రీకే కాదు భారతదేశంలోని వివిధ భాషలకు హైదరాబాద్ కేంద్రంగా మారాలని ప్రజా ప్రభుత్వం గొప్ప సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉండే వాతావరణ పరిస్థితులు, నిపుణులు, శాంతి భద్రతలు దేశంలోని మరే ఇతర నగరాల్లో లేవని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉన్న సానుకూల వాతావరణాన్ని ఉపయోగించుకొని హైదరాబాదును ప్రపంచ సినీ కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక బ్లూ ప్రింట్ తయారు చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రితోపాటు, శాఖ మంత్రి వెంకట్ రెడ్డి గారు అందుబాటులో లేరు మీ అందరిని ప్రోత్సహించాల నేది మా అందరి ఏకైక లక్ష్యం అనే సందేశాన్ని మీ అందరికీ తెలియజేయవలసిందిగా తనకు తెలిపారని డిప్యూటీ సీఎం వివరించారు. గద్దర్ ఫిలిం అవార్డుల కార్యక్రమాన్ని ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మనస్ఫూర్తిగా తీసుకొని బాధ్యతాయుతంగా ముందుకు వెళ్తున్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. సినీ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, సినీ కార్మికుల కోసం, సినీ రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేయాలని ఆలోచనలను సైతం దిల్ రాజు తమతో పంచుకుంటున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. జూరీ చైర్మన్ మణిశర్మ తెలియని వారు సినీ రంగంలో లేరని, తరతమ బేధాలు లేకుండా,
పారదర్శకంగా సినిమాలు చూడడమే కాదు నిష్పక్షపాతంగా అవార్డుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టాలనీ చైర్మన్ తో పాటు జూరీ సభ్యులను కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ దిల్ రాజు, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మణిశర్మ, ఎఫ్డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు.ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , దేవాల యాల రక్షణ,
మహిళల రక్షణ. మున్సిపాలిటీల్లో దోమలు, పందులు, కుక్కలు, కోతుల బెడద నివారణ. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టో అంటూ రూపకల్పన తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది.

60 శాతానికి పైగా మున్సిపాలిటీలు,
కనీసం 5 కార్పొరేషన్లను దక్కించుకోవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కష్టపడుతున్నారు.
బీజేపీ యువ మోర్చాకు ఈ ఎన్నికల్లో ప్రత్యేక టాస్క్ ఇచ్చారు. జెన్-జీ టార్గెట్‌గా
ప్రచారంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# హిందూ ప్రజలందరూ దైవ చింతను అలవర్చుకోవా

**- అన్నపూర్ణేశ్వరి పీఠం శ్రీ శ్రీ శంకరానంద స్వామి సంస్థాన్ నారాయణపురం పీఠాధిపతి శిష్యుడు హరిబాబు గౌడ్..**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 6:-** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగర కలాన్ గ్రామానికి చెందిన హరిబాబు గౌడ్ గత 23 సంవత్సరాలనుండి శివ మాల వేయడం జరుగుతుందని అన్నారు. 8సార్లు పాదయాత్ర చేసుకుంటూ కొంగర కలాన్ నుంచి శ్రీశైలం వరకు వెళ్ళనని తెలిపారు. ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటగా మౌన దీక్ష చేపట్టినట్లు తెలియజేశారు. మౌన దీక్ష ముఖ్య ఉద్దేశం హిందుత్వం పెరగాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆధ్యాత్మిక చింతన కలగి ప్రతీ ఒక్కరు ఆ భగవంతుని ఆరాధించాలని మౌన దీక్ష చేస్తున్నట్లు నేటికీ 39 రోజులు గడుస్తున్న సందర్భంగా శివలింగానికి పూజలు చేయడం జరిగింది. 41వ రోజు జ్యోతిర్లింగాల, మహా పడిపూజ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గుడి దగ్గర మౌన దీక్ష విరమించి 18మంది శివ స్వాములతో కొంగర కలాన్ నుంచి శ్రీశైలం పాదయాత్రగా కొనసాగుతామని గ్రామ ప్రజలందరూ 8వ తారీకు బంగరి గళ్ళ గణేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ దైవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ అన్నారు.

# ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మ గళ్ళ రాజు

**- ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెకు కార్మికుల సమీకరణ**
**- తుక్కుగూడలో ఏఐటియుసి వాల్ పోస్టర్ విడుదల**



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి** దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ తుక్కుగూడ ఈ సిటీ ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగల రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్మగల రాజు మాట్లాడుతూ, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు 8 గంటల పని దినం అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎన్. యాదగిరి, కల్పన, బిందు, భారతి, కావ్య, ప్రశాంతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్యామలమ్మ అంతక్రియలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 6:-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల్ మండల్ జాపాల గ్రామానికి చెందిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు లట్టుపల్లి శ్రీధర్ రెడ్డి, నానమ్మ మరణించిన విషయం స్థానికుల నాయకుల ద్వారా తెలుసుకున్న టీపీసీసీ సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, జాపాల గ్రామానికి విచ్చేసి పార్థివదేహంపై పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశాడు, ఈ కార్యక్రమంలో నోముల ఎంపీటీసీ జయానందం, నాయకులు ఓరుగంటి మహేష్ గౌడ్, కమలాకర్ రెడ్డి, తిరుమలరెడ్డి, జంగయ్య, జాపాల గ్రామ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసిన ఇబ్రహీంపట్నం న్యాయవాదులు

**- మహిళా న్యాయవాది స్వప్న హత్యను కండిస్తున్నాం.**





**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 6:-** ఇబ్రహీంపట్నం న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు ముద్దం వెంకటేశం, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం రోజున విధులను బహిష్కరించి, హత్యకు గురైన మహిళా న్యాయవాది స్వప్న చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించి, హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఫాస్ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి త్వరగా న్యాయం జరిగేలా చూడాలని, గత ఆరు సంవత్సరాలుగా న్యాయవాదుల చట్టం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అడుగుతూ, ఉద్యమాలు చేస్తున్నరు స్పందించకుండా ఆలస్యం చేయడం వల్లనే న్యాయవాదులపై ఈ దాడులు హత్యలు జరుగుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని లేనిచో న్యాయవాదులందరు ఉద్యమం ఉధృతం చేసి రిలే నిర నిరాహార దీక్షలు, పాదయాత్రలు, అసెంబ్లీ, సెక్రటేరియట్, రాజభవన్ ముట్టడి చేస్తామని హెచ్చరించడం జరిగింది. తదనంతరం న్యాయవాదులందరు ర్యాలీగా బయలుదేరి స్థానిక ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి న్యాయవాదుల చట్టం తీసుకురావడానికి సహకరించాలని అసెంబ్లీలో చర్చకు తీసుకరావాలని, అదేవిదంగా చట్టం అమలు అయ్యేలా చూడాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు భాస్కర్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మల్లేష్ , రామకృష్ణ , సీనియర్ న్యాయవాదులు అంజన్ రెడ్డి , అశోక్ , రవీందర్ రెడ్డి, జెపి మహేందర్, రవి కిరణ్, మురళి, నారాయణ రెడ్డి, డి. శ్రీనివాస్, జక్కుల జగన్, శ్రీశైలం, శ్రీకాంత్, భాను, మధు, రాజకుమార్, మహిళా న్యాయవాదులు ఎన్. మాధవి, రజిని ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# పట్నం బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే ప్రచారం

**కారు గుర్తుకు ఓటేయాలని మంచి రెడ్డి కిషన్ రెడ్డి పిలుపు.**





**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 6:-** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 2, 3, 4 5వ వార్డుల్లో నిర్వహించిన ప్రచార సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థులు (2) సయ్యద్ హిజాయత్ అలీ కాజా, (3) తాళ్ళ వెంకటేష్ గౌడ్, (4) కొంద్రు ప్రవీణ్, (5) జేర్కొని మమత రాజు గార్లకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, ఇంచార్జ్ నందికంటి శ్రీధర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేశారు. ముఖ్యంగా కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించామని, రహదారుల అభివృద్ధి జరిగిందని తెలిపారు. అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాలను ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి తీసుకువచ్చి నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి చేశామని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వివరించి, వారి అబద్ధాలను నమ్మవద్దని ప్రజలను కోరారు. ప్రభుత్వ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలను తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ముక్తకంఠంతో మళ్లీ కేసీఆర్ పాలన రావాలని, కారు గుర్తుకు ఓటేస్తామని తెలిపారు.

# పారదర్శక వార్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి: కేఎల్ఆర్

**- ప్రజాసమస్యలకు, ప్రభుత్వానికి మీడియానే వారధి**
**- జర్నలిస్ట్ క్యాలెండర్ ప్రారంభోత్సవంలో కిచ్చెన్న**



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలకు, ప్రభుత్వానికి మధ్య మీడియానే వారధిగా పని చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో జర్నలిస్ట్ ల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పారదర్శక, మానవీయ కథనాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని మీడియా మిత్రులకు సూచించారు. ఇన్విస్టిగేషన్ స్టోరీల ద్వారా అవినీతిని బయటపెట్టాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనలో ప్రతీ పౌరుడికి ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కిచ్చెన్న చెప్పారు. ప్రజాస్వామ్యానికి నాల్గో స్తంభంగా నిలిచే మీడియా ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలు, విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం, ప్రోత్సాహం ఇవ్వాలని లక్ష్మారెడ్డి -- కేఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దాసర్లపల్లి తండాను ఆదర్శ గ్రామంగా చేయడమే లక్ష్యం వంకడవత్ బుజ్జిలక్ష్మణ్

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని దాసర్లపల్లి తండా గ్రామ సర్పంచ్ వంకడావత్ బుజ్జి లక్ష్మణ్ మాట్లాడుతూ.. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలిపే విధంగా కృషి చేస్తామని అన్నారు.. గ్రామానికి వెళ్లే రహదారి మొత్తం గుంతల మయంగా మారిపోవడంతో.. గురువారం ఉదయం రేవల్లి రాజు శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు గ్రామ అభివృద్ధికి గ్రామంలో నీటి సమస్య డ్రైనేజీ సమస్య వీధిలైట్లు లేకుండా చూస్తానని సర్పంచ్ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమావత్ సంతోషిని రవి, వార్డు



మెంబర్స్ వి బాలు, జె. భారతి పాండు, ఎన్. సక్రు, జే భద్రి, ఈ లలిత చందు, పంచాయతీ కార్యదర్శి రమేష్ తో పాటు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు సేవియా, సిత్య, రమేష్, శీను, వెంకట్, పులియా శీను, వినోద్, రవీందర్, రమేష్, రాజు, శీను, హాథిరం, చందు, మల్లేష్, రాజు కవిత, రాజు, జైపాల్, రాజు, గ్రామ పెద్దలు ఈ యొక్క పాల్గొనడం జరిగింది.

# క్యాతనపల్లి మున్సిపాలిటీలో గల పోలింగ్ స్టేషన్ లు సందర్శించిన రామగుండం సీపీ..అంబర్ కిషోర్ ఝూ

**హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల**
మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో ఎన్నికలు ఈనెల 11 న ఉన్నందునరామగుండం పోలీస్ కమీషనర్. అంబర్ కిషోర్ ఝూ.. ఐపీస్(డి ఐ జి) రామకృష్ణాపూర్ లోని పలు పోలింగ్ స్టేషన్లను పర్యవేక్షించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్య పద్దతిలో ఓటు వేసేలా మరియు ఎన్నికల రోజున పోలింగ్ స్టేషన్ లలో పటిష్ఠమైన పోలీస్ బందోబస్త్ ను ఏర్పాటు చెయ్యాలని బెల్లంపల్లి ఏసీపీ. రవి కుమార్ కు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గారితో పాటుగా బెల్లంపల్లి ఏసీపీ. రవి కుమార్, మందమర్రి సీఐ. రమేష్ మరియు రామకృష్ణాపూర్



ఎస్సై. శ్రీధర్ లు ఉన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# టిఆర్ఎస్ ని వీడి కాంగ్రెస్ లో చేరిన బైరాగిగూడ సర్పంచ్ పల్స కృష్ణ గౌడ్

**- కెఎల్ఆర్ సమక్షంలో కండువా కప్పుకున్న నేతలు**

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, మహేశ్వరం నియోజకవర్గం కోసం నిరంతరం శ్రమిస్తున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు బీఆర్ఎస్ నేతలు.కందుకూర్ మండలం బైరాగిగూడ సర్పంచ్ పల్స కృష్ణగౌడ్ సహా పలువురు నాయకులు మూడు రంగుల కండువాలు కప్పుకున్నారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.



బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు మహేశ్వరం నియోజకవర్గంలో ఉనికిని కోల్పోతున్నాయని స్పష్టం చేశారు.బైరాగిగూడ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని... గులాబీపార్టీని వీడి కాంగ్రెస్ లో చేరినట్లు కృష్ణగౌడ్ తెలిపారు. కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దూరదృష్టి, ఫ్యూచర్ సిటీ, మహేశ్వరం అభివృద్ధిపై విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరటం సంతోషంగా ఉందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కందుకూరు మండల నాయకులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న బుట్టంగారి మాధవ రెడ్డికి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ ఎలా ఇచ్చింది..?

**- బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంచిగారి ప్రవీణ్ ముదిరాజ్**

హైదరాబాద్, ఫిబ్రవరి 06:

బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న బుట్టంగారి మాధవ రెడ్డికి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ ఎలా ఇచ్చిందని బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంచిగారి ప్రవీణ్ ముదిరాజ్ ప్రశ్నించారు. శుక్రవారం కాచిగూడ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ పిటిషన్ వేసిన వ్యక్తి మాధవ రెడ్డి అని అన్నారు. మాధవ రెడ్డికి టికెట్ ఇవ్వటంతో బీసీ రిజర్వేషన్లకు మేము వ్యతిరేకమని బీఆర్ఎస్ రాజముద్రతో చెప్పినట్లైందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం జాగృతి సహా బీసీ సంఘాలన్నీ పోరాటం చేస్తున్నాయి. ఎన్ని రోజులు పోరాటం చేసి, ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి 42 శాతం రిజర్వేషన్ల బిల్లు సాధించామని, కానీ బుట్టంగారి మాధవ్ రెడ్డి సహా మరొక వ్యక్తి దీనిపై పిటిషన్ వేసి అడ్డుకున్నారని ఆరోపించారు. హరీష్ రావుకు మాధవ్ రెడ్డి దగ్గరని, హరీష్ రావు పర్సనల్ లాయర్ తో ఈ కేసు వేయించారని ఆరోపించారు. తెలంగాణలో 56 శాతం ఉన్న బీసీల నోటికాడి బుక్క గుంజుకునే ప్రయత్నం చేసిన వ్యక్తికి



టికెట్ ఎలా ఇస్తారని అన్నారు.బీఆర్ఎస్ కు అసలు బీసీల విషయంలో చిత్తశుద్ధితో లేదని విమర్శించారు. బీసీలంతా బీఆర్ఎస్ పార్టీ వైఖరిని గమనించాలని ఆయన కోరారు.బీఆర్ఎస్ పార్టీ మాధవ్ రెడ్డికి టికెట్ ఎందుకు ఇచ్చిందో ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక కాంగ్రెస్ పరిస్థితి అయితే నవ్విపోదురుగాక నాకేటీ సిగ్గు అన్నట్లు ఉందన్నారు. ప్రజలు ఎవరినీ నమ్మాలో, ఎవరినీ నమ్మొద్దో తెలియని పరిస్థితి నెలకొందన్నారు.బీసీలకు ఏటా 20 వేల కోట్లు బడ్జెట్ పెడతామని కాంగ్రెస్ చెప్పింది. కానీ గత రెండు బడ్జెట్ లు కలిపి ఏడువేల కోట్లు కూడా నిధులు కేటాయించ లేదన్నారు.బీసీ సబ్ ప్లాన్ సహా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నవరించుకోవటానికి ఈ బడ్జెట్ మంచి అవకాశమని అన్నారు. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ పార్టీలు ఎలా వ్యవహరిస్తున్నాయన్నది ప్రజలు గమనించాలి. కార్యక్రమంలో బీసీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అభిలాష్ గౌడ్, బీసీ సంఘం స్టూడెంట్ గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ కార్తిక్ యాదవ్, బీసీ సంఘం నాయకులు బత్తిని బాలరాజ్, రాజ్ కుమార్, శేఖర్, పాల్గొన్నారు.

# మేడిపల్లి నక్కర్త మొదటి గ్రామసభ





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 6:-

మేడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్, అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేయడమైనది. సమావేశానికి ఉప సర్పంచ్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు గ్రామ స్థాయి ఉద్యోగులు గ్రామ ప్రజలు పాల్గొనిగ్రామపంచాయతీ గ్రామంలో వేసవి కాలంలో మంచినీటి సరఫరా పై చర్చించడం జరిగింది. విద్య వైద్యం గురించి చర్చించి తీర్మానించడం జరిగింది. ముఖ్యంగా గ్రామంలో మౌలిక సదుపాయాల గురించి గ్రామ ప్రజలు గ్రామంలో లైబ్రరీ భవనము విద్యార్థులకు హాస్టల్ భవనం నిర్మాణం చేయాలని అదే విధంగా పల్లె వెలుగు దవాఖాన కూడా ఏర్పాటు చేయాలని గ్రామ సభలో తీర్మానించడం జరిగింది. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా అందించడమే మా లక్ష్యం అని, ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవ చేయడమే పుట్టిన ఊరు రుణం తీర్చుకోవడమే అని సర్పంచ్ గ్రామ ప్రజల సమక్షంలో చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తిరుపతయ్య, ఉపసర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి, ఆడాల శ్రీకాంత్, ముచ్చర్ల మాధవి, నల్లల మమత, ఎరుకల జ్యోతి, అండెకర్ అనిల్, మొక్కపల్లి మహేష్, బూరెకలమ్మ, అల్లంపల్లి మహేష్, కలకొండ పద్మ, వంగూరి మనోహర, బూరె సురేందర్ లతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,వివిధ పార్టీల నాయకులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# లేమూర్ లో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం ముందస్తు గుర్తింపు ప్రాణాలను కాపాడుతుంది "

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని లేమూరు గ్రామంలో.. గ్రామ సర్పంచ్ ఎలుక మేఘనాథ్ రెడ్డి మాట్లాడుతూ....

జేఐఎంఎస్ హోమియోపతి మెడికల్ కళాశాల ఞ హాస్పిటల్ నిర్వహిస్తున్నారు.

క్యాన్సర్ సాధారణ హెచ్చరిక లక్షణాలు

- శరీరంలో ఎక్కడైనా అసాధారణ గడ్డ లేదా వాపు
- మానని గాయాలు లేదా పుండ్లు
- నిరంతర దగ్గు లేదా స్వరంలో మార్పు
- మింగడంలో ఇబ్బంది
- కారణం లేకుండా బరువు తగ్గడం
- మలవిసర్జన లేదా మూత్ర అలవాట్లలో మార్పు
- అసాధారణ రక్తస్రావం లేదా స్రావం
- నిరంతర అలసట, బలహీనత

నివారణ సూచనలు

- పొగాకు, మద్యం వాడకండి
- పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోండి
- నిత్యం వ్యాయామం చేయండి
- క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోండి
- హెచ్ పి వి , హెపటైటిస్-బి టీకాలు వేయించుకోండి




లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు
డాక్టర్‌ను త్వరగా సంప్రదించండి
ముందస్తు గుర్తింపుతో క్యాన్సర్‌ను నయం చేయవచ్చుగ్రామ ప్రజలందరూ, ముఖ్యంగా మహిళలు తప్పక పాల్గొనాలి అని లేమూర్ గ్రామ సర్పంచ్ ఎలుక. మేఘనాథ్ రెడ్డి
సర్పంచ్ -- లేమూర్

# బండరావిరాల సెక్రటరీపై డిపిఓ కి ఫిర్యాదు చేసిన సర్పంచ్

**- విచారణ జరిపిస్తామని జిల్లా అధికారి హామీ.**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 6:-

?బండరావిరాల గ్రామ పంచాయతీ సెక్రటరీ పి.నవనీత రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, రాజకీయ పక్షపాతంతో పనిచేస్తున్న సదరు అధికారిణిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్, శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ)వి. సురేష్ మోహన్ ని కలిసి ఫిర్యాదు చేశారు. ?గ్రామసభ తీర్మానం లేకుండా, ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండానే ఉమామహేశ్వర స్వామి దేవాలయాన్ని దేవాదాయ శాఖలో కలపాలని సెక్రటరీ ఏకపక్షంగా లేఖ ఇవ్వడంపై సర్పంచ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ నుండి వచ్చిన అభ్యంతరాల నోటీసులపై సంతకం చేసి కూడా, గత నెల రోజులుగా ఆ విషయాన్ని నూతన పాలకవర్గానికి తెలియకుండా దాచిపెట్టి సెక్రటరీ మోసపూరితంగా వ్యవహరించారని డిపిఓ దృష్టికి తీసుకెళ్లారు. ?ఒక దళిత సర్పంచ్‌కు సహకరించకుండా, రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న సదరు అధికారిణిని వెంటనే సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సర్పంచ్ ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన డిపిఓ సురేష్ మోహన్, ఈ వ్యవహారంపై తక్షణమే సమగ్ర విచారణకు ఆదేశిస్తానని, విచారణలో తప్పు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ తో పాటు, ఉప సర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్, వార్డు సభ్యులు గుండ్ల భవాని-శివ ముదిరాజ్, కన్నె భరత్ యాదవ్, యెడవెల్లి సుష్మిత రాము గుప్తా, ఏర్పుల హరికృష్ణ పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అభిషేక్ రెడ్డి



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 6:-

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున వివిధ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించబడింది.21వ వార్డు రాములు,18వ వార్డు బర్ల జగదీశ్ మంగమ్మ, 4వ వార్డు యాచారం శ్రీకాంత్, 5వ వార్డు కీర్తి, ఈ ప్రచారానికి ముఖ్య అతిథిగా మల్రెడ్డి అభిషేక్ రెడ్డి, దేవా ఈ. బి. మహిపాల్ మాజీ జడ్పిటిసి ఇబ్రహీంపట్నం, మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, నాయకత్వం వహించారు. ఇంటింటి ప్రచారంతో పాటు కార్నర్ మీటింగ్ నిర్వహించి ప్రజలతో నేరుగా మాట్లాడారు. మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, ప్రజల కేంద్రిత పాలన లక్ష్యంగా పనిచేస్తోందని, ఇప్పటికే అనేక పథకాలు ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని వివరించారు. ఈ ప్రచారానికి ప్రజల నుంచి అత్యంత సానుకూల స్పందన లభించింది. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో స్పష్టమైన విశ్వాసం కనిపిస్తోంది. ప్రజల మద్దతుతో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారు అనే పూర్తి నమ్మకం వ్యక్తమైంది. అని మల్ రెడ్డి అభిషేక రెడ్డి అన్నారు.

# చిన్నారి వైద్య చికిత్సకు అవసరమైన చర్యలు తీసుకోవాలి ఆదేశించిన సీఎం



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 6:-

హైదరాబాద్‌కు చెందిన రెండేళ్ల చిన్నారి ఫినెహాస్ అక్యూట్ లింఫోబ్లాస్టిక్ లుకేమియా వ్యాధితో బాధపడుతున్నారని తెలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వెంటనే స్పందించారు. ఆ చిన్నారికి వైద్య చికిత్స చేయించేందుకు తక్షణం అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆ వెంటనే అధికారులు కుటుంబ సభ్యులతో పాటు బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి అధికారులతో మాట్లాడారు. చిన్నారిని ఆసుపత్రిలో చేర్పించాలని సూచించారు. ఆ చిన్నారి వైద్య చికిత్సకు అయ్యే ఖర్చుకు సంబంధించి ఎల్‌ఓసీ జారీ చేయనున్నట్టు తెలిపారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇచ్చిన దళిత నాయకులు.

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్** ఎల్బీనగర్ పరిధిలోని సాగర్ చౌరస్తా వై జంక్షన్ మహాత్మ



జ్యోతిరావు పూలే మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ గారి వీరిద్దరిలో ఎవరి పేరు అయినా చౌరస్తాకు నామకరణం చేయాలని కమిషనర్ దళిత సీనియర్ నాయకులువినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు కమిషన్ గారిని శాలువాతో సత్కరిం చారు కార్యక్రమంలో దళిత నాయకులు జోగు రాములు మాదిగ జీడి నరసింహ మాదిగ అందరూ కమ్మ మాదిగ జిల్లా ముత్యాలు మాదిగ ముక్కర్ల కృష్ణ మాదిగ వీరితోటి తెలంగాణ దళిత సంఘాల జేఏసీ చైర్మన్ ఈదుల పరుశురాం మాదిగ పాల్గొన్నార్ను

# భక్తుల కోర్కెలు తీర్చే షర్ పుద్దీన్ బాబా దర్గా

**- పహాడీషరీఫ్ దర్గా 760 ఉర్సు ఉత్సవాల్లో కిచ్చెన్న**

**- అల్లాకు గంధం సమర్పించిన కేఎల్ఆర్ కు ఘన స్వాగతం**

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కేఎల్ఆర్ మాట్లాడుతూ..భక్తుల కోర్కెలు తీర్చే షర్ పుద్దీన్ బాబా దర్గా 760 ఉర్సు ఉత్సవాలకు భారీగా ముస్లిం సోదరులు హాజరయ్యారు. ఖుత్తుబుల్ అఫ్తాబ్ సుల్తానుల్ట్ ఆరిఫిన్... హజరత్ సయ్యద్ న బాబా షర్ పుద్దీన్... సోహార్వర్ది రహమతుల్లా అలై గారి 760 ఉర్సు షరీఫ్ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.పహాడీషరీఫ్ దర్గాను సందర్శించి గంధం సమర్పించారు కిచ్చెన్న. దర్గా ముజావర్లు, మతపెద్దల ఆశీస్సులు తీసుకున్నారు కేఎల్ఆర్ కోరిన కోర్కెలు తీర్చే బాబా షర్ పుద్దీన్ దర్గాకు పేరుందని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. శాంతి సామరస్యం వెల్లివిరుస్తుందని ముస్లిం సోదరులు గొప్ప పండుగ వాతావరణంలో 760 ఉర్సు ఉత్సవాలు జరుపుకోవటం సంతోషమన్నారు కిచ్చెన్న దర్గా ఉత్సవాలకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రూ.21 లక్షలు కేటాయించారని కేఎల్ఆర్ హర్షం వ్యక్తం చేశారు. అన్ని మతాలు, కులాల పండుగలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమానంగా చూస్తుందని లక్ష్మారెడ్డి చెప్పారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ కు ఘన స్వాగతం పలికారు మైనార్టీ సోదరులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్



నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అబ్దుల్లా బినావత్, పహాడీషరీఫ్ నేత, మాజీ కౌన్సిలర్ కొండల్ యాదవ్, మైనార్టీ నాయకులు జహంగీర్, యూసుఫ్ ఖాద్రీ, జంగయ్య సహా పలువురు కాంగ్రెస్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# కోటి రూపాయల చెక్కును అందజేసిన ముఖ్యమంత్రి



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 6:-**గతేడాది విధి నిర్వహణలో దుండగుల చేతిలో కత్తిపోటుకు గురై ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయంగా 1 కోటి రూపాయల చెక్కును ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రమోద్ భార్య ప్రణీత కి అందించారు. ప్రజా పాలన ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదికగా ముఖ్యమంత్రి వారి కుటుంబ సభ్యులకు ఆ చెక్కును అందించారు.

# హోరెత్తుతున్న ఎన్నికల ప్రచారం

**పరకాల(వరంగల్):** మునిసిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రచారం హోరెత్తుతోంది. అభ్యర్థులు గెలుపు కోసం ఓటర్లను ఆకర్శించడానికి రకరకాల ఎత్తులు ప్రదర్శిస్తున్నారు. మైకులు, కళాకారుల ఆట పాటలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ నెల 11న పోలింగ్ జరగనుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి ముఖ్య నాయకులు తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి స్థానికంగా ఉంటూ ప్రచారం చేస్తున్నారు.కొందరు స్వతంత్ర్య అభ్యర్థులు కూడా ప్రధాన పార్టీలకు ధీటుగా ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతీ మునిసిపాలిటీ గెలుచుకోవాల్సిందే అని ఎమ్మెల్యేలకు, నాయకులకు దిశానిర్దేశం చేయడంతో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పట్టణంలో పట్టు నిలుపుకుంటే కేడర్‌లో జోష్ పెరుగడం వల్ల కేడర్‌ను కాపాడుకుని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు సులభం అవు తుందని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు భావిస్తున్నాయి. దీంతో




ప్రధాన పార్టీల నాయకులు ప్రచారానికి పదును పెంచుతున్నారు. కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థులు బల నిరూపణకు పోటీ పడి ప్రజలను ప్రచారానికి తీసుకెళ్తున్నారు. ప్రచారానికి వెళ్తే ఒక్కొక్కరు రూ. 200 నుంచి 500 వరకు ముట్టచెబుతున్నారు. మరికొన్నిచోట్ల రూ. 200 ఇవ్వడంతో పాటు చికెన్, బిర్యాని కూడా పంపిణీ చేస్తున్నారు. కార్నర్ మీటింగులకు ఓటర్లను తరలించే కొందరు నాయకులకు వారి గ్రూప్ సంఖ్యను బట్టి రూ5000 నుంచి రూ20000వరకు ముట్టచెబుతున్నారు. ప్రత్రప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసు కుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతున్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ఇంకా నాలుగు రోజులే మిగిలి ఉండ దంతో పార్టీలు ఎన్ని ఎత్తులు వేస్తాయో, ఎవరు ఎటు జంప్ అవు తారో ఓటర్ల మనసు ఎలా ఉం టుందో వేచి చూడాలి.

# జనసేన పోస్టర్లను చించారని సీఐ మహేందర్ రెడ్డి కి ఫిర్యాదు





**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 6:-**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డ్ నుంచి జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన బస్వాపురం సుమలత కృష్ణ ప్రజాపతి పోస్టర్లను గుర్తు తెలియని వ్యక్తులు చించివేయడంతో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ యూత్ వింగ్ అడ్ హక్ కమిటీ సభ్యులు సాతెల్లి సుమన్,విద్యార్థి విభాగం అడ్ హక్ కమిటీ సభ్యులు స్వాగత్ తో కలిసి పాల్గొనిపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సుమలత కృష్ణ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటర్లను కలిసి ఓట్లు అడుగులే తప్ప, ఈ విధంగా దుశ్చర్యలకు పాల్పడటం సరైంది కాదని అన్నారు. ఇలాంటి ఘటనలపై ఎన్నికల అధికారులు, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. జనసేన పోస్టర్ల ధ్వంసం సీఐ మహేందర్ రెడ్డి హెచ్చరిక, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ పోస్టర్లను చించివేసిన ఘటనపై సీఐ మహేందర్ రెడ్డి స్పందించారు. ఈ ఘటనకు పాల్పడిన గుర్తు తెలియని దుండగులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మహేందర్ స్పష్టం చేశారు.అలాగే, ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలకైనా తగిన విధంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# నేను జాతరకు దూరంగా ఉండలేదు

**హనుమకొండ:** మేడారం జాతరకు తాను దూరంగా ఉన్నానని జరుగుతున్న ప్రచారాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి మంత్రి కొండా సురేఖ తిప్పికొట్టారు. హనుమకొండ పబ్లిక్‌గార్డెన్ సమీపంలోని టీటీడీ కల్యాణ మండపంలో మేడారం హుండీల లెక్కింపును ప్రారంభించిన అనంతరం మీ డియాతో మాట్లాడారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉండి జాతరకు రాకుండా ఎలా ఉంటాన్నారు. పను ల ఒత్తిడి వల్ల ఒకటీ రెండు సార్లు మాత్రమే రాలేద ని చెప్పారు. తాను ఎప్పుడూ ఇద్దరు తల్లులు గద్దెపైకి వచ్చిన తర్వాతే వస్తానన్నారు. దీనిని ఆసరా చేసుకొని కొందరు రాలేదన్న ప్రచారం చేశారని అన్నారు.ఎవరు కూడా అమ్మవార్ల దగ్గర రాజకీయం చేయరన్నారు. ఇన్ని కోట్లు ఖర్చు పెట్టి, ఇంత కష్టపడి గద్దెలను కట్టిన తర్వాత మేం రాజకీయం ఎందుకు చేసుకుంటామన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేశామన్నారు. కనుకనే గద్దెల నిర్మాణం జరిగిందన్నారు. ఎక్కడ, ఏ చిన్న అభిప్రాయ భేదం, చర్చ జరగలేదన్నారు. ఇంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్మాణం చేసినప్పుడు ప్రతిపక్షాలు సానుకూలంగా మాట్లాడాలని, కానీ విమర్శించడమనేది వారి





విజ్ఞతకే వది లేస్తున్నానన్నారు.పెరగనున్న హుండీ ఆదాయ ఈసారి మేడారం జాతర ఆదాయం పెరిగే అవకాశం ఉందని మంత్రి సురేఖ తెలిపారు. జాతరకు గతంలో కన్నా కోటిమంది ఎక్కువగా వచ్చారని, దీనితో ఆదాయం కూడా పెరగవచ్చు నన్నారు. వాస్తవంగా 50లక్షల మంది అదనంగా వస్తారని అంచనా వేశామని, తల్లుల గద్దెలను సుందరీకరించడం వల్ల అనుకున్నదానికన్నా ఎక్కువ మంది భక్తులు వచ్చారన్నారు. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో సహజంగానే జాతరలో కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. కోట్లాది మంది భక్తులు ఉప్పెనలా వచ్చినప్పుడు ఇలాంటివి జరగడం సహజమని, ప్రతి పక్షాలు దీన్ని రాజకీయం చేయాలని ప్రయత్నించారన్నారు. అయి నా కూడా జాత ర ప్రశాంతంగా జరిగిందని మంత్రి చెప్పారు. తల్లుల గద్దెల వద్ద కొన్ని రాళ్లు ఊడి చెదిరిపోయాయని, వాటిని త్వరలోనే పునర్మించి, ఇక ముందు అలా జరగకుండా ఉండేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటాన్నామన్నారు. భక్తులు ఎప్పుడైనా వచ్చి తల్లుల ను దర్శనం చేసుకునేలా, వారు అక్కడ బస చేసేలా మరిన్ని ఏర్పాట్లు చేయాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. సీఎం ఆలోచన మేరకు గద్దెల పనులను పునఃప్రారంభిస్తామని తెలిపారు. హుండీల సంఖ్య పెరిగినందువల్ల లెక్కింపునకు ఎక్కువ రోజులు పట్టవచ్చునన్నారు. జాతరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, పొరుగు రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ఎన్ఆర్ఐలు పెద్ద సంఖ్యలో వచ్చారని, దీనితో హుండీల్లో పెద్దమొత్తం విదేశీ కరెన్సీ కూడా కానుకల రూపంలో పడ్డాయని మంత్రి చెప్పారు.

Wanted
MARKETING TEAMS
మార్కెటింగ్ టీం కావలెను
పార్ట్ టైం / ఫుల్ టైం
రిటైర్డ్ ఎంప్లాయిస్, గృహిణులు, జాబ్ లేని వారు, జాబ్ ఉన్న వారు..
స్టూడెంట్స్.. అందరూ అర్హులే.. ఏజ్ లిమిట్ లేదు.. లక్షల్లో ఆదాయం
డబ్బు సంపాదించాలన్న
కసి పట్టుదల ఉన్న ప్రతి ఒక్కరికి ఇదొక
సువర్ణావకాశం
ఒక పేదవాడు ధనవంతుడు అవ్వడానికి
ఉన్న ఏకైక మార్గం రియల్ ఎస్టేట్ మాత్రమే
ఈ గోల్డెన్ అవకాశాన్ని ఉపయోగించుకోండి
అలాగే ఈ నెంబర్ ని సంప్రదించండి
9391662839 / 9392112739

GOVERNMENT OF TELANGANA
FCDA
Future City
Development Authority
ఈ ఏరియాలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ చేయూటకు స్త్రీ పురుషులు మరియు
రిటైర్మెంట్ ఎంప్లాయిస్ ఎల్ఐసి రియల్ ఎస్టేట్ ఫీల్డ్ వర్క్ చేయుటకు 25 ఏళ్ల పైబడిన
బాగా కష్టపడే వ్యక్తులు ఫస్ట్ పెరటిగా తీసుకోబడును చదువు ఉన్న లేకున్నా పరవాలేదు
మిగతా డీటెయిల్స్ కొరకు సంప్ర : 9391662739 ఢ 9392112739

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
# హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక




Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30 ,ROAD NO 2, MADHRA NAGAR, MANSURABAD ,LBNAGAR R R DIST., TELANGANA, Published from BATTU.PUBLICATIONS, H.NO PLOT NO 30 ,ROAD NO 2, MADHRA NAGAR, MANSURABAD ,LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876